క్లుప్తంగా

మంత్రి పొన్నం ప్రభాకర్‌కు స్వాగతం


మంత్రికి స్వాగతం పలుకుతున్న నాయకులు

ధర్మారం: ధర్మపురి శ్రీలక్ష్మినర్సింహస్వామి ఆలయంలో నిర్వహిస్తున్న బ్రహ్మోత్సవాలకు వెళ్తున్న రాష్ట్ర రవాణాశాఖ మంత్రి పొన్న ప్రభాకర్‌కు కాంగ్రెస్ నాయకులు ఘన స్వాగతం పలికారు. కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాగిరెడ్డి తిరుపతిరెడ్డి ఆధ్వర్యంలో పార్టీ నాయకులు మంత్రిని సన్మానించారు. బ్లాక్–2 అధ్యక్షుడు కోమటిరెడ్డి రవీందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ కొత్త నర్సింహం, మాజీ వైస్ చైర్మన్‌లు పాలకుర్తి రాజేశంగౌడ్, కాడే సూర్యనారాయణ, నాయకులు దేవి జనార్దన్, నేరేళ్ల రాజు, చిప్ప మణిశర్మ, ఓరం చిరంజీవి, ఎండీ అప్జు, ఎల్లయ్య, స్వామి పాల్గొన్నారు.

రామాలయ నిర్మాణానికి విరాళం


విరాళం అందజేస్తున్న రఘువీర్‌సింగ్

జూలపల్లి: మండలంలోని కుమ్మరికుంటలో శ్రీరామ ఆలయ నిర్మాణానికి జిల్లా గ్రంథాలయ సంస్థ మాజీ అధ్యక్షుడు రఘువీర్‌సింగ్ విరాళం అందజేశారు. ఆలయ నిర్మాణ కమిటీ సభ్యుల సమక్షంలో గురువారం రూ.51వేల విరాళాన్ని మాజీ సర్పంచ్ మేచినేని సంతోష్‌రావు, ఎంపీటీసీ తమ్మడవేని మల్లేశ్ యాదవ్, కమిటీ సభ్యులకు అందజేశారు. నాయకులు విసారపు వెంకటేశం, కుంట రాజేశ్వర్‌రెడ్డి, దిడ్డి శంకరయ్య, గడ్డం రాజేశ్వర్‌రెడ్డి, ఐలయ్య, కొప్పుల శ్రీధర్, నందాల మల్లేశం, పాపయ్య, ఎక్కిరాల వెంకటేశం ఉన్నారు.

మిత్రుడి కుటుంబానికి చేయూత


నగదు అందజేస్తున్న మిత్రబృందం

రామగుండం: ఎన్టీపీసీకి చెందిన సుద్దాల గోపాల్ ఇటీవల అనారోగ్యంతో మృతిచెందాడు. గోపాల్‌తో పాటు రామగుండంలో 1995–96లో పదో తరగతి చదువుకున్న బాల్య మిత్రబృందం అతడి కుటుంబసభ్యులకు రూ.51వేలు అందజేశారు. బాల్యమిత్రులు గుమ్ముల నవీన్, పల్లెర్ల రమేశ్, పప్పు శ్రీనివాస్, చింతల గోపినాథ్, బండి మల్లికార్జున్‌యాదవ్, ఉప్పరి లక్ష్మణ్ ఉన్నారు.

వైభవంగా హోమం



సుల్తానాబాద్: పట్టణంలోని శ్రీసంతాన వేణుగోపాలస్వామి ఆలయంలో వార్షికోత్సవంలో భాగంగా హోమాన్ని పూజారులు వెంకటాచార్యులు వేణుమాధవాచార్యులు శ్రవణ్‌కుమార ఆచార్యులు వేద పండితుల సమక్షంలో గురువారం నిర్వహించారు. హోమంలో ఆలయ కమిటీ చైర్మన్ పల్లా మురళి పలువురు దంపతులు పాల్గొన్నారు.

పోలింగ్ కేంద్రాల పరిశీలన

కమాన్‌పూర్: మండలంలోని జూలపల్లి, కమాన్‌పూర్, పెంచికల్‌పేట ప్రభుత్వ పాఠశాలలో ఏర్పాటు చేసే ఎన్నికల పోలింగ్ కేంద్రాలను గురువారం గోదావరిఖని టూటౌన్ సీఐ రవీందర్ పరిశీలించారు. పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో పోలింగ్ కేంద్రాల్లో సౌకర్యాలను పరిశీలించారు. కమాన్‌పూర్‌లో జరుగుతున్న పదో తరగతి పరీక్ష కేంద్రాన్ని సీఐ పరిశీలించారు. సీఐ వెంట కమాన్‌పూర్ ఎస్సై మామిడాల చంద్రశేఖర్, సిబ్బంది ఉన్నారు.

ఇసుక అక్రమ రవాణాను నియంత్రించాలి

పాలకుర్తి: మండల పరిధిలోని గ్రామాలకు జిల్లావ్యాప్తంగా వివిధ ప్రాంతాల నుంచి అక్రమంగా ఇసుక రవాణా జరుగుతోందని, దీన్ని నియంత్రించాలని కన్నాల, జీడీనగర్, బామ్లానాయక్‌తండా గ్రామాల ట్రాక్టర్ ఓనర్లు గురువారం జిల్లా అడిషనల్ కలెక్టర్ అరుణశ్రీ, మైనింగ్ ఏడీ.శ్రీనివాస్‌ను వారి కార్యాలయాల్లో కలిసి వినతిపత్రం సమర్పించారు. కన్నాల మాజీ ఉపసర్పంచ్ పుట్ట రంజిత్, ఇస్లావత్ సమ్మయ్యనాయక్, రాజేశ్‌నాయక్, అంజినాయక్, తిరుపతి, మల్లేషం పాల్గొన్నారు.

ఏప్రిల్ 30లోగా సీఎంఆర్ ఇవ్వాలి

- గడువులోగా అప్పగించని మిల్లర్లపై కఠిన చర్యలు
- అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ హెచ్చరిక


మాట్లాడుతున్న అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్

పెద్దపల్లిరూరల్: వానాకాలం సీజన్(2023–24) ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన సీఎంఆర్ డెలివరీని ఏప్రిల్ 30వ తేదీ వరకు కచ్చితంగా అప్పగించాలని, ఇదే ఆఖరు గడువని, మరోసారి గడువు పొడిగింపు ఉండదని అడిషనల్ కలెక్టర్ శ్యామ్‌ప్రసాద్‌లాల్ రైస్ మిల్లర్లకు తేల్చిచెప్పారు. కలెక్టరేట్‌లో గురువారం రైస్‌మిల్లర్లు, సంబంధిత శాఖల అధికారులతో ఆయన సీఎంఆర్ డెలివరీపై సమీక్షించారు. ఇప్పటివరకు బకాయి ఉన్న సీఎంఆర్‌ను రైస్ మిల్లర్లు వెంటనే అప్పగించాలని ఆయన సూచించారు. మిల్లుల వారీగా కేటాయించిన నిర్దేశిత లక్ష్యాలు పూర్తిచేయాలని పేర్కొన్నారు. బకాయిపడిన బియ్యం సకాలంలో అందజేయని మిల్లర్లపై కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. మరోసారి గడువు పెంపు ఉండదని, మిల్లర్లు ఈ విషయాన్ని గుర్తుంచుకోవాలని ఆయన సూచించారు. సమావేశంలో డీఎస్‌వో ప్రేంకుమార్, మేనేజర్ శ్రీకాంత్‌రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

ఎన్టీపీసీలో పటిష్ట రక్షణ చర్యలు

- ఎన్టీపీసీ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌ప్రకాశ్


ప్రాజెక్టులో పర్యటిస్తున్న ఆర్ఈడీ ప్రేమ్‌ప్రకాశ్

జ్యోతినగర్: ఎన్టీపీసీ రామగుండం– తెలంగాణ ప్రాజెక్టులో విద్యుత్ ఉత్పత్తికి పూర్తిస్థాయి రక్షణ చర్యలు పాటిస్తున్నారని సంస్థ సదరన్ రీజియన్ ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ ప్రేమ్‌ప్రకాశ్ అన్నారు. గురువారం ప్రాజెక్టులోని తెలంగాణ సూపర్ థర్మల్ పవర్ ప్రాజెక్టు(తెలంగాణ స్టేజీ–1)లోని విద్యుత్ ఉత్పత్తిని ప్రాజెక్టు ఎగ్జిక్యూటివ్ డైరెక్టర్ కేదార్ రంజన్ పాండు, అధికారులతో కలిసి ఆయన సందర్శించారు. తొలుత కంట్రోల్ రూం పరిశీలించి అధికారులతో సమీక్షించారు. విద్యుత్ ఉత్పత్తి, ఉత్పాదకత, బొగ్గు రవాణా గురించి వివరించారు. అనంతరం పర్మినెంట్ టౌన్‌షిప్ జ్యోతిభవన్‌లో ఉద్యోగ గుర్తింపు సంఘం ప్రతినిధులు, వివిధ యూనియన్ల ప్రతినిధులతో సమావేశమయ్యారు. శుక్రవారం రిజర్వాయర్‌లోని ఫ్లోటింగ్ సోలార్ ప్లాంటు సందర్శిస్తారు. కాకతీయ ఆడిటోరియంలో వరల్డ్ వాటర్ డే సందర్భంగా ఏర్పాటు చేయనున్న కార్యక్రమానికి ఆయన హాజరవుతారు.

బీసీలకు అండగా కాంగ్రెస్


సన్మానిస్తున్న నాయకులు

రామగిరి: కాంగ్రెస్ బీసీలకు అండగా ఉందని, సింగరేణి చరిత్రలో మొదటిసారి బీసీ లైజనింగ్ అధికారి నియామకం చేపట్టడం హర్షనీయమని ఐఎన్‌టీయూసీ సెంట్రల్ వైస్ ప్రెసిడెంట్ ధర్మపురి, సీనియర్ నాయకులు ఉయ్యాల కుమార్‌స్వామిగౌడ్ అన్నారు. గురువారం సింగరేణిలో బీసీ లైజనింగ్ అధికారి నియామకానికి సహకరించిన మంత్రి శ్రీధర్‌బాబుకు కృతజ్ఞతలు తెలిపారు. అనంతరం సన్మానం చేశారు.

మంత్రి పరామర్శ

రామగిరి: కాంగ్రెస్ మండల అధ్యక్షుడు రొడ్డ బాపన్న తల్లి రొడ్డ లక్ష్మి ఇటీవల మృతి చెందింది. కాగా గురువారం మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు పరామర్శించారు. ఆమె చిత్రపటానికి పూలమాల వేసి నివాళి అర్పించారు. ఎంపీపీ ఆరెల్లి దేవక్క, జిల్లా ఉపాధ్యక్షుడు తోట చంద్రయ్య, నాయకులు కొలిపాక సుజాత, వనం రాంచందర్‌రావు, ముస్త్యాల శ్రీనివాస్, మహేశ్వరరావు, ఏగోళపు శ్రీనివాస్, తీగల సమ్మయ్య, కండె పోచం, రాధారెడ్డి, కెక్కర్ల స్వరూప ఉన్నారు.

సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం


మాట్లాడుతున్న ఎమ్మెల్యే విజయరమణారావు

కాల్వశ్రీరాంపూర్: ఎస్సారెస్పీ కాలువల చివరి భూముల రైతాంగానికి సాగునీరు అందించేలా శాశ్వత పరిష్కారం చేస్తామని ఎమ్మెల్యే విజయరమణారావు అన్నారు. మండలంలోని మల్యాల గ్రామంలో గురువారం విశ్వేరాలయం ఏడో వార్షికోత్సవంలో ఆయన పాల్గొన్నారు. అనంతరం రైతులతో మాట్లాడారు. కాలువనీరు విడుదల చేసి పంటలు ఎండిపోకుండా కాపాడాలని రైతులు ఎమ్మెల్యేకు మొరపెట్టుకున్నారు. మొక్కజొన్న, వరి, మిరప పంటలు ఎండిపోతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. అనంతరం ఎమ్మెల్యే మాట్లాడుతూ మంత్రి శ్రీధర్‌బాబుతో సాగునీటి సమస్యపై చర్చించామని, పత్తిపాడు రిజర్వాయర్ నుంచి సాగునీటి విడుదల ద్వారా ఆయకట్టు చివరి భూముల రైతాంగానికి సాగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం లభించనుందన్నారు. డి–86, డి–83 కాలువల ద్వారా పెద్దపల్లి, మంథని నియోజవర్గ రైతులకు ప్రయోజనం చేకూరేలా చర్యలు తీసుకుంటామన్నారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, మాజీ జెడ్పీటీసీ లంక సదయ్య, నీటిసంఘం మాజీ చైర్మన్ కాసర్ల మల్లారెడ్డి, రైతులు శ్రీనివాస్‌రెడ్డి, రాజబాబు, సురేశ్, శంకర్‌గౌడ్, సంపత్, వెంకటేశ్వర్‌రావు, ఎరబాటి రవి పాల్గొన్నారు.

చెక్‌పోస్టు తనిఖీ


సూచనలిస్తున్న ఆర్డీవో హనుమానాయక్

మంథని: పార్లమెంట్ ఎన్నికల్లో భాగంగా మంథని మండలం ఎక్లాస్‌పూర్ వద్ద ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును అసిస్టెంట్ రిటర్నింగ్ అధికారి, మంథని ఆర్డీవో హనుమానాయక్ తనిఖీ చేశారు. చెక్‌పోస్టు వద్ద విధులు నిర్వహించే సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అశ్రద్ధగా ఉంటు చర్యలుంటాయన్నారు. ప్రతీ చెక్‌పోస్టు వద్ద సీసీ టీవీ కెమెరాలు అమర్చనున్నట్లు తెలిపారు. జిల్లా సరిహద్దు నుంచి వచ్చి వెళ్లే వాహనాలను తనిఖీ చేయాలని రూ.50వేల నగదు కంటే ఎక్కువగా ఉంటే సీజ్ చేయాలన్నారు.

ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరించండి


సిబ్బందితో మాట్లాడుతున్న కమిషనర్ శ్రీకాంత్

కోల్‌సిటీ: పారిశుధ్య నిర్వహణ పటిష్టంగా చేపట్టడానికి ప్రతీ ఇంటి నుంచి చెత్త సేకరించాలని పారిశుధ్య విభాగం అధికారులను, సిబ్బందిని నగరపాలక సంస్థ కమిషనర్ సీహెచ్.శ్రీకాంత్ ఆదేశించారు. పారిశుధ్య పనితీరును గురువారం కమిషనర్ తనిఖీ చేశారు. ఈ సందర్భంగా పారిశుధ్య పర్యవేక్షణ అధికారులు, పారిశుధ్య వాహనాల డ్రైవర్లతో వేర్వేరుగా సమావేశం నిర్వహించారు. ఇంటివద్దనే తడి చెత్త, పొడి చెత్త వేరు చేసి ఇచ్చేలా గృహస్తులకు అవగాహన కల్పించాలన్నారు. చెత్త ఆరుబయట వేయకుండా పారిశుధ్య వాహన సిబ్బందికి అందించేలా సూపర్‌వైజర్లు, సిబ్బంది బృందాలుగా వెళ్లి గృహస్తులకు అవగాహన కల్పించాలని సూచించారు. అకారణంగా, ముందస్తు అనుమతి లేకుండా విధులకు గైర్హాజరు కాకూడదన్నారు. అనంతరం నగరంలో వివిధ చోట్ల జరుగుతున్న పారిశుధ్య పనుల తీరును నేరుగా పర్యవేక్షించారు. డిప్యూటీ కమిషనర్ త్రియంబకేశ్వర్‌రావు, శానిటరీ ఇన్‌స్పెక్టర్లు శ్యాంసుందర్, సునీల్, నాగభూషణం ఉన్నారు.

50కేజీల ప్లాస్టిక్ బ్యాగులు సీజ్


జరిమానా విధిస్తున్న అధికారులు

కోల్‌సిటీ: రామగుండం నగరపాలక సంస్థ పరిధిలో నిషేధిత ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు విక్రయిస్తున్న దుకాణాలపై అధికారులు గురువారం కూడా విస్తృతంగా దాడుల చేశారు. క్యారీ బ్యాగులు విక్రయిస్తున్న పలుషాపుల నుంచి 50 కిలోల ప్లాస్టిక్ క్యారీ బ్యాగులు స్వాధీనం చేసుకుని సీజ్ చేశారు. రూ.3,000 వరకు జరిమానా విధించారు. తనిఖీల్లో నగరపాలక సంస్థ హెల్త్ అసిస్టెంట్లు కిరణ్, వైకుంఠం, ఎన్విరాన్మెంటల్ ఇంజినీర్ మధూకర్ పాల్గొన్నారు.

31లోపు బ్యాంకు రుణాలు చెల్లించాలి

సుల్తానాబాద్: ఈనెల 31లోపు బ్యాంకు రుణాలు చెల్లించి సంస్థకు సహకరించాలని మున్సిపల్ కమిషనర్ కట్ల వేణుమాధవ్ పేర్కొన్నారు. గురువారం స్థానిక మున్సిపల్ సమావేశ మందిరంలో మెప్మా రిసోర్స్ పర్సన్లతో సమీక్ష సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ బ్యాంకులో రుణాలు పొందిన వారు సకాలంలో చెల్లించి తిరిగి కొత్త రుణాలు పొందాలని సూచించారు. రుణాలు పొందిన వారు చెల్లించకపోవడంతో వారి సివిల్ స్కోర్ పూర్తిగా తగ్గిపోతుందని, భవిష్యత్‌లో రుణాలు పొందేందుకు ఎలాంటి అర్హత ఉండదన్నారు. ఏడీఎంసీ మౌనిక బ్యాంకు అధికారులు వంశీ, ఫాతిమా, మెప్మా ఆర్పీలు పాల్గొన్నారు.

సంక్షిప్త వార్తలు

స్క్రాప్ డిస్పోజల్ కమిటీ తనిఖీ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–1 ఏరియాలో స్క్రాప్ డిస్పోజల్ కమిటీ గురువారం తనిఖీ నిర్వహించారు. కార్పొరేట్ నుంచి వచ్చిన స్టోర్స్ జీఎం మాచరయ్య, ఏరియా తనిఖీ కమిటీ సంయుక్తంగా పరిశీలించారు. ఏరియాలోని గనులు, స్టోర్స్, పాతడంపర్లు, డోజర్లు, కేబుల్స్ తనిఖీ చేసి టెండర్ ప్రక్రియ ద్వారా తరలించనున్నట్లు తెలిపారు. ఎస్‌వోటూ జీఎం రామ్మోహన్, డీజీఎం సృజన్‌మెహ్రా, ఏరియా ఇంజినీర్ రామ్మూర్తి, సెక్యూరిటీ అధికారి వీరారెడ్డి పాల్గొన్నారు.

పోషకాహారంపై అవగాహన

పాలకుర్తి: మండలంలోని వేంనూర్ గ్రామంలోని అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం మహిళలకు పోషకాహారంపై అవగాహన కల్పించారు.

విద్యార్థులు అన్నిరంగాల్లో రాణించాలి

మంథని: విద్యార్థులు బాగా చదువుకొని అన్నిరంగాల్లో రాణించాలని మంథని ఎస్సై–2 రాణివర్మ అన్నారు. గురువారం మంథని మండలం ఎక్లాస్పూర్ ఉన్నత పాఠశాలలో నిర్వహించిన బాలికా సాధికారత కార్యక్రమంలో ఆమె మాట్లాడారు.

రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదు

పాలకుర్తి: పార్లమెంట్ ఎన్నికల నేపథ్యంలో బసంత్‌నగర్ పోలీస్‌స్టేషన్ పరిధిలోని వేంనూర్ గ్రామ శివారులో బసంత్‌నగర్ పోలీసుల ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన చెక్‌పోస్టును గురువారం స్థానిక ఎస్సై స్వామి సందర్శించారు. పలువురి వాహనాలను తనిఖీ చేసి సిబ్బందికి పలు సూచనలు చేశారు. ఎన్నికల కోడ్ దృష్ట్యా సరైన కారణం లేకుండా రూ.50వేలకు మించి నగదు తీసుకెళ్లరాదన్నారు. అంతకుముందు బసంత్‌నగర్ ఇండియా మిషన్ సెకండరీ పాఠశాల, జయ్యారం గ్రామ ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో ఏర్పాటు చేసిన పరీక్ష కేంద్రాలను ఎస్సై సందర్శించారు.

కారు ప్రమాదంలో గాయపడిన మహిళ మృతి

గోదావరిఖని: నాలుగు నెలల క్రితం కారు ప్రమాదంలో తీవ్రంగా గాయపడిన మంజుల(55) చికిత్స పొందుతూ గురువారం మృతి చెందింది. గోదావరిఖని వన్‌టౌన్ పోలీసుల వివరాల ప్రకారం గోదావరిఖనిలోని సింగరేణి ఏరియా వర్క్‌షాప్‌లో డిప్యూటీ సూపరింటెండెంట్‌గా విధులు నిర్వహిస్తున్న టీఆర్ ఆనంద్ భార్య మంజుల 4నెలల క్రితం జరిగిన ప్రమాదంలో తీవ్రంగా గాయపడింది. కొన్నిరోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స పొంది డిశ్చార్జి అయింది. అప్పటి నుంచి అనారోగ్య సమస్యలతో బాధపడుతోంది. కాగా గురువారం ఆమె మృతి చెందినట్లు పేర్కొన్నారు. మృతురాలి భర్త ఫిర్యాదు మేరకు అజాగ్రత్తగా కారు నడిపిన సంధ్యారాణిపై కేసు నమోదు చేసుకుని దర్యాప్తు చేస్తున్నట్లు వివరించారు.

ఆమె నేత్రాలు సజీవం..

రోడ్డు ప్రమాదంలో గాయపడి మృతిచెందిన మంజుల నేత్రాలను గురువారం సదాశయ ఫౌండేషన్‌కు దానం చేశారు.

రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శికి సన్మానం

రామగిరి: మండలంలోని కల్వచర్ల గ్రామానికి చెందిన రేండ్ల తిరుపతి రాష్ట్ర న్యాయశాఖ కార్యదర్శిగా ఇటీవల బాధ్యతలు స్వీకరించారు. కాగా గురువారం సచివాలయంలో కల్వచర్ల మాజీ ఉప సర్పంచ్ వేము కనకయ్య మర్యాదపూర్వకంగా కలిసి సన్మానించారు.

క్షయవ్యాధిపై అవగాహన

రామగుండం: క్షయవ్యాధిపై విద్యార్థులకు అవగాహన అవసరమని డాక్టర్ విశాల్‌రెడ్డి అన్నారు. గురువారం కుందనపల్లి ప్రభుత్వ పాఠశాల విద్యార్థులకు క్షయపై అవగాహన కల్పించారు. టీబీ సూపర్‌వైజర్ టి.గోపీకృష్ణ, ఏఎన్ఎం సరోజ, ఆశవర్కర్లు ఉన్నారు.

వేసవిలో మొక్కలను కాపాడాలి

జూలపల్లి: వేసవిలో ఎండల నుంచి మొక్కలను రక్షించేందుకు ముందు జాగ్రత్తలు తీసుకోవాలని ఎంపీడీవో పద్మజ సూచించారు. గురువారం మండలంలోని నాగులపల్లె, తేలుకుంట, చీమలపేట గ్రామాల్లో పెంచుతున్న గ్రామీణ నర్సరీలను పరిశీలించారు. మొక్కలను కాపాడేందుకు చర్యలు తీసుకోవాలని ఎంపీవో సదానందం ఆదేశించారు. కార్యదర్శి సంధ్య, ఫీల్డ్ అసిస్టెంటు ఉన్నారు.

ఆర్థికసాయం అందజేత

పెద్దపల్లిరూరల్: మండలంలోని పెద్దబొంకూర్‌కు చెందిన సంజీవ్ ఇటీవల అనారోగ్యంతో మరణించాడు. అతని కూతురు వివాహానికి సంజీవ్ స్నేహితులు మిట్టపల్లి శ్రీనివాస్, నాగరాజు, శ్రీనివాస్, సతీశ్, పవన్‌కళ్యాణ్ రూ.10వేలు ఫిక్స్‌డ్ డిపాజిట్ చేసి గురువారం అందజేశారు.

కూరగాయల సాగుతో అధిక లాభాలు

సుల్తానాబాద్: కూరగాయల సాగుతో రైతులకు అధిక లాభాలు గడించవచ్చని సుల్తానాబాద్, జూలపల్లి మండల వ్యవసాయ అధికారి డేవిడ్ రాజు, ప్రత్యూష అన్నారు. గురువారం జూలపల్లిలోని కూరగాయల రైతు మెండె మల్లేశం వ్యవసాయ క్షేత్రంలో సుల్తానాబాద్ మండల రైతులు క్షేత్ర సందర్శన చేశారు.

ఉత్పత్తి లక్ష్యాలను పూర్తిచేయాలి


మ్యాప్‌ను పరిశీలిస్తున్న డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్, జీఎం సూర్యనారాయణ

గోదావరిఖని: సింగరేణి సంస్థ రామగుండం డివిజన్–2 పరిధిలోని ఓసీపీ–3 ప్రాజెక్టును సింగరేణి డైరెక్టర్ ఎన్‌వీకే శ్రీనివాస్ గురువారం సందర్శించారు. ప్రాజెక్టు వ్యూపాయింట్ ద్వారా క్వారీని పరిశీలించారు. ఉత్పత్తి మెరుగుదలకు చేపట్టాల్సిన సూచనలు, సలహాలు అందజేశారు. వార్షిక లక్ష్యాల సాధనకు మరో 10రోజులే ఉన్నందున ప్రణాళికబద్ధంగా ముందుకు సాగి ఉత్పత్తి లక్ష్యాలను పూర్తి చేయాలన్నారు. జీఎం సూర్యనారాయణ, ప్రాజెక్టు అధికారి మధుసూదన్, మేనేజర్ రమేశ్ ఉన్నారు.

కార్మికులకు రక్షణ కల్పించడంలో నిర్లక్ష్యం


కార్మికులతో మాట్లాడుతున్న రాజారెడ్డి

గోదావరిఖని: కార్మికులకు రక్షణ కల్పించడంలో యాజమాన్యం నిర్లక్ష్యం వహిస్తోందని సీఐటీయూ రాష్ట్ర అధ్యక్షుడు తుమ్మల రాజారెడ్డి విమర్శించారు. గురువారం జీడీకే–11గనిపై పర్యటించి కార్మికుల సమస్యలు తెలుసుకున్నారు. పని ప్రదేశాలలో సేఫ్టీ లేకుండా, నాణ్యమైన పనిముట్లు ఇవ్వకుండా ఇష్టానుసారంగా వ్యవహరిస్తోందని ఆరోపించారు. గుర్తింపు సంఘం ఎన్నికలు జరిగి నెలలు గడుస్తున్నా గుర్తింపు, ప్రాతినిధ్య సంఘాలకు గుర్తింపు లెటర్ ఇవ్వకుండా సింగరేణి యాజమాన్యం నిర్లక్ష్యం చేస్తోందన్నారు. ఇప్పటికైనా యజమాన్యం గుర్తింపు పత్రం ఇచ్చి కార్మికుల సమస్యలు పరిష్కరించాలని డిమాండ్ చేశారు. నాయకులు ఆరెపల్లి రాజమౌళి, గజేంద్ర, శ్రీనివాసరావు, మల్లేశ్, దేవేందర్, తిరుపతిరెడ్డి పాల్గొన్నారు.

ఆలయంలో ప్రత్యేక పూజలు


డైరెక్టర్ దంపతులను ఆశీర్వదిస్తున్న అర్చకులు

యైటింక్లయిన్‌కాలనీ: రామగుండం కార్పొరేషన్ యైటింక్లయిన్‌కాలనీలోని శ్రీవేంకటేశ్వరస్వామి ఆలయ వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా గురువారం సింగరేణి డైరెక్టర్ ఆపరేషన్స్ అండ్ పా శ్రీనివాస్, కల్యాణి దంపతులు, ఆర్జీ–2 జీఎం సూర్యనారాయణ, మాలతి దంపతులు, ఆర్జీ–1 జీఎం చింతల శ్రీనివాస్, లక్ష్మి దంపతులు పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. వేదపండితులు జగన్నాథాచార్యుల ఆధ్వర్యంలో ఆలయ అర్చకులు మధుసూదనాచార్యులు, భానుప్రసాదాచారి ప్రత్యేక పూజలు నిర్వహించారు. ఆర్జీ–2 ఎస్‌వోటూ జీఎం రవీందర్, డీజీఎం సివిల్ ధనుంజయ్, గ్రూప్ ఇంజినీర్ చంద్రశేఖర్, జేఈ సివిల్ రాధాకృష్ణ, ఏరియా సెక్యూరిటీ అధికారి షరీఫ్ మహ్మద్ పాల్గొన్నారు.

జేఎన్టీయూలో కొనసాగుతున్న పోటీలు


మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్ అందిస్తున్న పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్ రెడ్డి

రామగిరి: సెంటనరీకాలనీ జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలలో మూడోరోజు బీజోన్ స్థాయి క్రికెట్ పోటీలు గురువారం జరిగాయి. వివిధ జిల్లాలకు చెందిన క్రికెట్ జట్లు పోటీల్లో పాల్గొన్నాయి. కార్యక్రమానికి ముఖ్య అతిథిగా సింగరేణి సంస్థ ఆర్జీ–3 పర్సనల్ మేనేజర్ ముప్పిడి రవీందర్‌రెడ్డి హాజరై మ్యాన్ ఆఫ్ ది మ్యాచ్‌గా ఎంపికైన అజయ్, యుగందర్‌కు షీల్డ్‌లు అందజేశారు. ఆఫీస్ సూపరింటెండెంట్ రవికుమార్, లైబ్రరీ ఇన్‌చార్జి రమణ, ఫిజికల్ డైరెక్టర్లు పింగిళి కృష్ణారెడ్డి, సునీల్, డిస్పెన్సరీ ఇన్‌చార్జి రమేశ్ పాల్గొన్నారు.

వైభవంగా శివపార్వతుల కల్యాణం


కల్యాణంలో పాల్గొన్న భక్తులు

కాల్వశ్రీరాంపూర్: మండలంలోని మల్యాల విశ్వేశ్వరాలయం వార్షికోత్సవం, శివపార్వతుల కల్యాణ మహోత్సవం గురువారం వైభవంగా జరిగింది. ఆలయ వ్యవస్థాపకులు ఆకినపల్లి ప్రభావతి భగవంతయ్య కుమారుడు ప్రిజ చంద్రశేఖర్ నేతృత్వంలో అర్చక పూజారి నిట్టూరి సతీశ్‌శర్మ నిర్వహించారు.

ఎమ్మెల్యే ప్రత్యేక పూజలు..

పెద్దపల్లి ఎమ్మెల్యే విజయరమణారావు కల్యాణ మహోత్సవంలో పాల్గొని ప్రత్యేక పూజలు చేశారు. ఆలయ అర్చకులు ఎమ్మెల్యేను సన్మానించి తీర్థప్రసాదాలు అందించి ఆశీర్వదించారు. మాజీ ఎంపీపీ సారయ్యగౌడ్, మాజీ సర్పంచు లంక రాజేశ్వరి సదయ్య, కాంగ్రెస్ మండల అధ్యక్షుడు గాజనవేన సదయ్య, నాయకులు సాగర్‌రెడ్డి, జక్కె రవి, రమేశ్, రాకేశ్, వీరారెడ్డి, జ్ఞానేంద్రా చారి, రాయమల్లు, సంతోష్, రాజబాబు, సమ్మయ్య అనిల్, వెంకటేశ్, నగేశ్, శ్రీధర్ రెడ్డి పాల్గొన్నారు.

ఏపీఏ ఎస్‌వోటూ జీఎంకు సన్మానం



రామగిరి: ఏపీఏ ఎస్‌వోటూ జీఎంగా గురువారం బాధ్యతలు చేపట్టిన బండి సత్యనారాయణను గురువారం ఏపీఏ జీఎం కొప్పుల వెంకటేశ్వర్లు సన్మానించారు. ఏరియా ఇంజనీర్ సీతారామం, ఆర్జీ–3 ఎస్‌వోటూ జీఎం జి.రఘుపతి ఉన్నారు.

తాగునీటికి ఇబ్బందులు ఉండొద్దు

పెద్దపల్లిరూరల్: గ్రామీణ ప్రాంత ప్రజలకు ఎండాకాలంలో తాగునీటికి ఇబ్బందులు రాకుండా అవసరమైన చర్యలు తీసుకోవాలని జిల్లా పంచాయతీ అధికారి ఆశాలత ఆదేశించారు. పెద్దపల్లి, కమాన్‌పూర్ మండలాల్లోని పంచాయతీ కార్యదర్శులతో గురువారం సమావేశమై పలు సూచనలు చేశారు. పంచాయతీలో ఇంటిపన్ను వసూలు 26కల్లా నూటికి నూరుశాతం చేసేలా శ్రద్ధ చూపాలన్నారు. పార్లమెంట్ ఎన్నికల షెడ్యూల్ విడుదలైందని, ఊళ్లలో గోడలకు పోస్టర్లు తొలగించాలని, ఎన్నికల నియమావళి అమలు చేయాలన్నారు. ఎంపీవోలు సుదర్శన్, శేషయ్యసూరి పాల్గొన్నారు.


సంఘం అభివృద్ధికి పాటుపడదాం

సుల్తానాబాద్: స్వర్ణకార సంఘం అభివృద్ధికి పాటుపడతామని స్వర్ణకార సంఘం పట్టణ అధ్యక్షుడు పొలాస సత్యనారాయణ కార్యదర్శి కందుకూరి ప్రకాశ్‌రావు అన్నారు. గురువారం సుల్తానాబాద్ పట్టణ స్వర్ణకార సంఘం ప్రమాణ స్వీకార మహోత్సవం సంఘ భవనంలో నిర్వహించారు. ఉపాధ్యక్షుడు కందుకూరి ఈశ్వరాచారి, సహాయ కార్యదర్శి వెంకటస్వామి, ఆర్గనైజింగ్ సెక్రటరీ పొలాస ప్రదీప్‌కుమార్, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, గౌరవాధ్యక్షులు బొజ్జ శంకరయ్య నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకార మహోత్సవం నిర్వహించారు. కోశాధికారి కనపర్తి భాస్కరాచారి, వర్కింగ్ ప్రెసిడెంట్ కాసర్ల రాజమౌళి, కార్యవర్గ సభ్యులతో జిల్లా స్వర్ణకార సంఘం అధ్యక్షుడు రంగు మారు శ్రీనివాస్, ప్రధాన కార్యదర్శి శ్రీరామోజు రాజు ధ్రువీకరణ పత్రాలు అందజేసి ప్రమాణ స్వీకారం చేయించారు.

సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేత

జ్యోతినగర్: రామగుండం కార్పొరేషన్ రెండో డివిజన్ ఇందిరమ్మ కాలనీకి చెందిన శివరాత్రి కనకయ్య కుటుంబ సభ్యులకు గురువారం సీఎంఆర్ఎఫ్ చెక్కు అందజేశారు. శివరాత్రి కనకయ్య ప్రమాదవశాత్తు చేతివేళ్లు కోల్పోవడంతో హాస్పిటల్‌లో చికిత్స పొందుతున్నారు. సీఎంఆర్ఎఫ్ కోసం దరఖాస్తు చేశారు. రూ.31,200 విలువ గల చెక్కును కనకయ్య కూతురు లక్ష్మికి కాంగ్రెస్ నాయకులు మల్లేశ్, తిరుపతి అందించారు.

సైబర్ నేరాలపై అప్రమత్తంగా ఉండాలి


మాట్లాడుతున్న ఎంవీఐ భీమ్‌సింగ్

జ్యోతినగర్: సైబర్ నేరాలపై ప్రజలు అప్రమత్తంగా ఉండాలని రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ భీమ్‌సింగ్ అన్నారు. గురువారం సైబర్ క్రైమ్ విభాగం ఆధ్వర్యంలో రామగుండం మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ కార్యాలయంలో నిర్వహించిన అవగాహన కార్యక్రమంలో ఆయన మాట్లాడారు. సైబర్ నేరాల బారిన పడి ఎవరైనా తమ ఖాతా నుంచి డబ్బులు పోగొట్టుకుంటే వెంటనే 1930 నంబర్‌కు ఫోన్ చేసి వివరాలు అందించాలని సూచించారు. వెంటనే సమాచారం అందిస్తే ఆ డబ్బును రికవరీ చేయొచ్చని తెలిపారు. రామగుండం పోలీస్ కమిషనరేట్ సైబర్ క్రైం విభాగం పోలీసులు ఓదెల శ్రీనివాస్, శంకర్, కుమార్, సతీశ్, వెంకటేశ్, ట్రాన్స్‌పోర్టు కానిస్టేబుల్ రఘుపతి, నసీరొద్దీన్ పాల్గొన్నారు.